ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలల హవా

- **జిల్లాలో ఫస్టియర్ జనరల్ ఉత్తీర్ణత శాతం 55.18, ఒకేషనల్ 44.19**
- **సెకండ్ ఇయర్ జనరల్ ఉత్తీర్ణత శాతం 64.99, ఒకేషనల్ 59.89**

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 24 : ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. జిల్లాలోని ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఐదు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, ఎనిమిది మోడల్ జూనియర్ కళాశాలలు, రెండు మైనార్టీ రెసిడెన్షియల్స్, ఆరు బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్, ఏడు కేజీబీవీలు, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, 14ప్రైవేట్ జూనియర్ కళాశాలలు కలిపి మొత్తంగా 51 జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. జిల్లాలో ఫస్టియర్ జనరల్ విభాగం విద్యార్థులు 3166మంది పరీక్ష రాయగా వీరిలో 1747మంది 55.18శాతంతో ఉత్తీర్ణత సాధించినట్లు డీఐఈవో కే ఆంజనేయరాజు తెలిపారు. ఒకేషనల్ విభాగంలో 1197 మంది విద్యార్థులకుగాను 529మంది 44.19 శాతం ఉత్తీర్ణత పొందినట్లు ఆయన పేర్కొన్నారు. సెకండ్ ఇయర్ జనరల్ విభాగంలో మొత్తం 3093 మంది పరీక్షలకు హాజరుకాగా వీరిలో 2010 మంది 64.99శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఒకేషనల్ విభాగంలో 1047మంది విద్యార్థులకుగాను 627మంది 59.89 శాతం ఉత్తీర్ణత పొందారని డీఐఈవో వివరించారు. ప్రైవేట్‌గా పరీక్షకు హాజరైన జనరల్ విభాగం విద్యార్థులు 489మందిలో 126 మంది మాత్రమే 25.77శాతం ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ఒకేషనల్ విభాగంలో 156మందికిగాను 68మంది విద్యార్థులు 43.59శాతం ఉత్తీర్ణత సాధించారని ఆంజనేయరాజు పేర్కొన్నారు. ఫస్టియర్ జనరల్ విభాగం ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా 19వ స్థానంలో నిలువగా, ఒకేషనల్ ఫలితాల్లో 29వ స్థానం దక్కించుకుంది. సెకండ్ ఇయర్ జనరల్ విభాగం ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లా 18వ స్థానం నిలువగా, ఒకేషనల్ విభాగంలో 27వ స్థానం నిలబెట్టుకుంది. ఇందులో ఫెయిలైన విద్యార్థులకు వచ్చే నెల 24 నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని ఆంజనేయరాజు తెలిపారు. ఫెయిలైన విద్యార్థులు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా త్వరలో జరిగే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు.

సర్కారు కళాశాలల విద్యార్థుల ప్రతిభ

లింగాలఘనపురం : ఇంటర్ ఫలితాల్లో స్థానిక మోడల్‌కాలేజీ బాలికలు ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో బండారి కల్యాణి 1000 మార్కులకు 966, నోముల కార్తీక్ ఎంపీసీలో 936, దామెర రాజశ్రీ సీఈసీలో 926మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో గవ్వల మనీష ఎంపీసీలో 470 మార్కులకు 445, సలేంద్రుల సాత్విక బైపీసీలో 440కి 431, బోయిని మనీష సీఈసీలో 500కి 478 మార్కులు సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ పుష్పకుమారి అభినందించారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : ఇంటర్ ఫలితాల్లో స్థానిక ఆదర్శ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ కర్ల కృష్ణవేణి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో లిఖిత 461మార్కులు, సిరి 443, బైపీసీలో రమ్య 425, మౌనిక 391, సీఈసీలో పావని 477, మౌనిక 439, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో సంపత్ 900 మార్కులు, దివ్య 896, బైపీసీలో శిరీష 933, నందిని 833, సీఈసీలో ఆప్షిన్ 794, రాధిక 792 మార్కులు సాధించి కళాశాలకే వన్నె తెచ్చారని అన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్ ఒకేషనల్ విభాగం ద్వితీయ సంవత్సరంలో 90 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. జనరల్ విభాగంలో 55 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్స్‌పాల్ రాపోలు ప్రభాకర్ తెలిపారు. జనరల్ విభాగంలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి ఎస్ఏ ఫిరోజ్ 848 మార్కులు, ఒకేషనల్‌లో ఎండీ రెహనా 924 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం జనరల్‌లో సీఈసీ విద్యార్థి సాహూ మహరాజ్ 411, ఒకేషనల్‌లో జానకీరాం 471మార్కులు సాధించారు. స్థానిక ఎస్‌వీ ఒకేషనల్ కళాశాలలో 70శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరం ఎల్ఎం, డీటీ చదివిన విద్యార్థి మానుపాటి శ్రావ్య 942మార్కులు సాధించింది.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : స్థానిక మోడల్ కళాశాలలో ఇంటర్ సెకండియర్‌లో 92 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 57మంది(61.30 శాతం) ఉత్తీర్ణులయ్యారు. కేజీబీవీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో సీఈసీ నుంచి 17మంది పరీక్షలకు హాజరు కాగా 10మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఫస్ట్ ఇయర్‌లో 61మందికిగాను 19మంది(35.3 శాతం) ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్‌లో 54మందికిగాను 26మంది(48.35) శాతంతో ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కాళహస్తి తెలిపారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : స్థానిక మోడల్ కళాశాల నుంచి ఇంటర్ సెకండియర్‌లో చిలువేరు అనూష ఎంపీసీలో 968 సాధించి కళాశాలలో టాపర్‌గా నిలిచింది. 924 మార్కులతో ఎంన్ రుత్విక ద్వితీయ స్థానం సాధించింది. బైపీసీ సెకండియర్‌లో యు అర్చన 926 మార్కులు, సెకండియర్ సీఈసీలో ఎం కల్పన 936 మార్కులతో టాపర్‌గా నిలిచారు. సీఈసీలో కే శివాని 814 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ఎంపీసీలో ఎస్ రక్షిత 432, కే మానస 420మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థినులను అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for degree College admissions (22 years Experience College). Contact Immediatly Cell: 8121554649
NTW-323199

బిజినెస్ ఆఫర్

★స్త్రీ/పు అవకాశం తక్కువ పెట్టుబడితో 25 రకాల వెజ్-నాన్ వెజ్ పచ్చళ్ళు షాపుని మీ ఏరియాలో స్థాపించి నెలకు 30 వేలు ఆపైన ఆదాయం పొందండి. సెల్: 8143909459.
NTW-000

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618

WARANAGAL
9182777556
9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

పచ్చి అవకాశవాది కడియం శ్రీహరి

- **దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి**
- **మాదిగ సమాజం శ్రీహరిని నిలదీయాలి**
- **మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**
- **బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని పిలుపు**

లింగాలఘనపురం, ఏప్రిల్ 24 : అధికారం కోసం కుట్రలు, కుతంత్రాలకు పాల్పడే కడియం శ్రీహరి అవకాశవాదంతో కాంగ్రెస్‌లో చేరారని బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విమర్శించారు. కారు గుర్తుపై గెలిచిన శ్రీహరికి దమ్ముంటే తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని సవాల్ విసిరారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కడియం శ్రీహరి రాజకీయ చరిత్ర చూస్తే మొదటి నుంచి అవకాశం కనిపిస్తుందన్నారు. తొలుత టీడీపీలో దివంగత ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన కడియం అనంతరం చంద్రబాబును మోసం చేశారని గుర్తు చేశారు. పదేళ్లు బీఆర్ఎస్‌లో అనేక పదవులు అనుభవించిన శ్రీహరి కూతురుకు టికెట్ కోసం కాంగ్రెస్‌లో చేరడాన్ని ప్రజలు భీత్కరిస్తున్నారని రాజయ్య ఎద్దేవా చేశారు. మొదటి నుంచి మాదిగ సమాజాన్ని అణిచివేస్తున్న కడియం శ్రీహరికి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని, వారి కూతురు కావ్యను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారానికి కడియం శ్రీహరి గ్రామాలకు వస్తే ప్రజలు చావు డప్పుతో తరమి కొట్టాలన్నారు.

బీఆర్ఎస్‌ను ప్రజలు ఆశీర్వదించాలి

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను పార్లమెంట్ ఎన్నికలో భారీ మెజారిటీతో గెలిపించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. వెన్నుపోటు రాజకీయాలకు నిదర్శనం కడియం శ్రీహరి అని, ఊసరవెల్లి సైతం తనను శ్రీహరితో పోల్చవద్దని ప్రజల కాళ్లు పట్టుకుని ప్రాధేయపడుతోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీని చిత్తుగా ఓడించి బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

పార్లమెంటులో గళం విప్పుతా : సుధీర్‌కుమార్

రాజకీయాల్లో సీనియర్‌గా ఉన్న కడియం శ్రీహరి అవకాశవాదంతో పార్టీలు మారుతున్న మోసకారి అని బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ మండిపడ్డారు. అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరికి ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. తాను ఎంపీగా ఎన్నికైతే మామునూరు విమానాశ్రయం, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం పార్లమెంట్‌లో గళమెత్తి సాధిస్తానన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీని ఓడించి బీఆర్ఎస్‌కు అత్యధిక మెజార్టీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొండబోయిన కిరణ్‌కుమార్, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేవెల్లి సంపత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, గండి మంగమ్మయాదగిరి, దయ్యాల గణేశ్, కేమిడి యాదగిరి, కేమి వెంకటేశ్, బాల్నె సత్యనారాయణ, గట్టగల్ల శ్రీహరి, గాదెపాక విష్ణు, ఉడుగుల భాగ్యలక్ష్మి, కరుణాకర్, గండి యాదగిరి, అబిద్, బాలమల్లేశ్, కేలపు లక్ష్మీనారాయణ, లింగమూర్తి పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో సంబురాల్లో గడ్డం సమ్మయ్య

గడ్డం సమ్మయ్యకు ఘన స్వాగతం

పద్మశ్రీ పురస్కారంతో స్వగ్రామంలో సంబురాలు

దేవరుప్పుల, ఎప్రిల్ 24: చిందుయక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును అందించిన నేపథ్యంలో ఆయన స్వగ్రామం అప్పిరెడ్డిపల్లిలో సంబురాలు నెలకొన్నాయి. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము చేతుల మీదుగా ఇటీవల అవార్డు అందుకుని స్వగ్రామానికి రాగా, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బుధవారం ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ తన జీవితంలో పొందిన అత్యుత్తమ పురస్కారం పద్మశ్రీ అన్నారు. ఈ అవార్డు తనతో పాటు తోటి కళాకారులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య సతీమణి శ్రీరంజని, కుమారులు గడ్డం సోమరాజ్, హిమగిరి, మురళీకృష్ణ పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి బోనాలు తీసుకెళ్తున్న ప్రజలు

తరిగొప్పలలో గ్రామ దేవతల ప్రతిష్ఠాపన

తరిగొప్పుల, ఏప్రిల్ 24 : మండల కేంద్రంలో గ్రామదేవతల ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం బొడ్రాయి వద్ద పెద్దమ్మతల్లి, భూదేవి, ఎల్లమ్మతల్లి, శీత్లాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించారు. పూజారులు సోమేశ్వర్‌శర్మ, సతీశ్‌శర్మ నేతృత్వంలో భక్తులు పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్ఠించారు. గ్రామ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామదేవతలను వేడుకున్నారు. గ్రామదేవతల ఉత్సవాలకు బంధువుల రాకతో ఇంటింటా పండుగ వాతావారణం నెలకొంది. అనంతరం డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో భక్తులు తరలివెళ్లి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు అర్జుల మధుసూదన్‌రెడ్డి, నాయకులు చెన్నూరి ప్రమీల, భుక్యా జూంలాల్‌నాయక్, పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి, చిలువేరు లింగం, దామెర ప్రభుదాసు,, భూస యాదయ్య, అంకం రాజారాం, సుంకరి యాదగిరి, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ శ్రీకాంత్ గౌడ్, మహేందర్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయాలకు విరాళాలు

తరిగొప్పుల, : మండల కేంద్రంలో జరుగుతున్న దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా బుధవారం దివంగత బృంగి కిషన్(లాయర్) కుమార్తె రూపా చైతన్య తన తండ్రి జ్ఞాపకార్థం రూ.60,696 విరాళం అందించారు. బొడ్రాయి, దుర్గామాత, ఎల్లమ్మ, పెద్దమ్మ, భక్త ఆంజనేయ, చెన్న కేశవ ఆలయాలకు రూ.10,116 చొప్పున పై మొత్తాన్ని బుధవారం ఎంపీటీసీ సభ్యులు అర్జుల మధుసూధన్‌రెడ్డికి అందించారు. ఎంపీటీసీ భుక్యా జూంలాల్‌నాయక్, బృంగి పరమేశ్వర్, చిలువేరు లింగం, పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి, కొయ్యడ శ్రీకాంత్‌గౌడ్, శ్రావణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్‌లో గురుకుల విద్యార్థుల ప్రభంజనం

పాలకుర్తి :మండల కేంద్రంలోని కేజీబీవీ గురుకుల బాలికల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో జీ స్పందన బైపీసీలో 936 మార్కులు, ఎల్ మౌనిక 911, ఎంపీసీలో ఎం సౌగంధిక 946 మార్కులు సాధించారని పాఠశాల ప్రత్యేక అధికారి బీ.నవీన తెలిపారు. ఇంటర్ ప్రథమలో పీ లక్ష్మీప్రసన్న బైపీసీలో 408 మార్కులు, ఈ శృతి 403, ఎంపీసీలో ఆర్ అంజలీ 458 మార్కులు సాధించారు. సాంఘిక సంక్షేమ బాలిక గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ అనుముల లక్ష్మీ తెలిపారు. ఇంటర్ ప్రథమలో ఎంపీసీలో పీ జ్ఞానేశ్వరి 466 మార్కులు, బైపీసీలో ఆర్ శృతి 431 , ఇంటర్ ద్వితీయ బైపీసీలో ఎస్ కార్తీకఅశ్విత 967, ఎంపీసీలో కే అక్షిత 964 మార్కులు సాధించారని ఆమె తెలిపారు.

రఘునాథపల్లి ఠాణాను తనిఖీ చేసిన సీపీ

రఘునాథపల్లి, ఏప్రిల్ 24 : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీ స్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఠాణాలోని రికార్డులను పరిశీలించారు. పీఎస్‌కు వచ్చే ఫిర్యాదారులతో ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరించాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో అవాంఛనీయ ఘటనలు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో బెల్టు షాపులను నివారించాలని ఆయన కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సై నరేశ్ పాల్గొన్నారు.

కోరం లేక మండల సభ వాయిదా..

బచ్చన్నపేట, ఏప్రిల్ 24 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణం రాజు అధ్యక్షతన సభ ఏర్పాటు చేయగా ఎంపీడీవో రఘురామకృష్ణతో పాటు పలు శాఖల అధికారులు హాజరయ్యారు. కానీ మెజార్టీ సభ్యులు హాజరు కాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

నేటి నుంచి ఓటరు స్లిప్పుల పంపిణీ

జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్‌బాషా

మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 24 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఓటరుకు నేటి నుంచి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు స్లిప్పుల పంపిణీపై ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రం బీఎల్వోలతో ఓటరు సమాచార స్లిప్పులను ఈ నెల 25 నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు పంపిణీ చేయాలని కోరారు. దీనికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. సమావేశం లో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్ సింగ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాస్ రావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రావెల రవి, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, వెంకట మల్లయ్య, అజయ్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 'స్వీప్' ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మూడు రంగులతో కూడిన బెలూన్లను గాల్లోకి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వంద శాతం ఓటింగ్‌తో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవాలని పిలుపునిచ్చారు. ప్రలోభాలకు గురవకుండా, నిష్పక్షపాతంగా యువత ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్ పాల్గొన్నారు.

కాళ్ల పారాణి ఆరకముందే..

- **రోడ్డు ప్రమాదంలో వధువు మృతి**
- **నర్మెట మండలం వెల్దండలో విషాదం**

స్వాతి(ఫైల్)

నర్మెట, ఏప్రిల్ 24: కాళ్ల పారాణి ఆరకముందే రోడ్డు ప్రమాదంలో నవ వధువు మృతి చెందిన ఘటన మండలంలోని వెల్దండలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దండకు చెందిన గూటం యాదగిరికి ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. చిన్న కుమార్తె స్వాతి(28)ని హనుమకొండకు చెందిన రిటైర్డ్ ఎస్సై దామెర సురేందర్, కౌసల్య దంపతుల కుమారుడు తిలక్‌తో ఈ నెల 21వ తేదీ ఆదివారం జనగామలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వివాహం జరిపించారు. సోమవారం ఉదయం వధూవరులు దామెర తిలక్, స్వాతి వరుడి తల్లిదండ్రులు, స్నేహితురాలు విద్యతో కలిసి మొత్తం ఐదుగురు కారులో వేములవాడకు వెళ్లారు. దైవదర్శనం చేసుకుని అదే రాత్రి తిరిగి వస్తుండగా కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గట్టుదుద్దేనపల్లి శివారులో కారు అదుపు తప్పి కల్వర్టు కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో సురేందర్, కౌసల్య, విద్య కారులో ఇరుక్కుపోగా, స్వాతికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితురాలు స్వాతిని కరీంనగర్‌లోని దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందింది. మృతదేహాన్ని వెల్దండకు తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించగా, కుటుంబ సభ్యులు, బంధువులు రోదనలు మిన్నంటాయి.

'టెట్' శిబిరాలను వినియోగించుకోవాలి

జిల్లా విద్యాశాఖాధికారి రాము

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో కే రాము

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 24 : టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్(టెట్) పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కోసం టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ శిబిరాలను వినియోగించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కే రాము అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో టెట్ ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాలను ఆయన ప్రారంభించారు. రాము మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై టీపీటీఎఫ్ ఓ వైపు పోరాడుతూనే మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రంరెడ్డి నర్సింహారెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బందారపు లక్ష్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ రాజు, ఏకశిల విద్యా సంస్థల అధినేత సీ ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు యాదగిరి, వజ్రయ్య, అంకుశావలి, సునంద, సత్యనారాయణరెడ్డి, వెంకన్న, రాజేందర్, రాజారెడ్డి, నాగభూషణం, లక్ష్మణ్, కనకయ్య పాల్గొన్నారు.

బాధితురాలు సమీరాకు ఆర్థిక సాయం

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

బచ్చన్నపేట, ఏప్రిల్ 24 : కడుపులో పెరుగుతున్న కణితితో బాధపడుతున్న మండల కేంద్రానికి చెందిన సమీరాకు బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. 'నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి' శీర్షికన బుధవారం 'నమస్తే తెలంగాణ'లో కథనం ప్రచురితం కావడంతో ఆయన స్పందించారు. సమీరా కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడారు. ఆపరేషన్‌కు అయ్యే ఖర్చును ప్రభుత్వం నుంచి మంజూరు చేసేలా కృషి చేస్తానని కిరణ్‌కుమార్‌గౌడ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు నల్లగోని పుష్పాబాలకిషన్‌గౌడ్, ఆల్వాల రాధాఎల్లయ్య, ఎం డీ మసూద్, నాయకులు కోడూరి మహాత్మా చారి, చెరుకూరి శ్రీనివాస్, క్రాంతికుమార్, దిడ్డిగ రమేశ్, అవదూత శ్రీనివాస్, కిష్టయ్య, నాగరాజు, సందీప్, రాజు, ప్రశాంత్, నర్సిరెడ్డి, యూసూఫ్, రమేశ్ పాల్గొన్నారు.

బాధితుడికి కిరణ్‌కుమార్‌గౌడ్ పరామర్శ

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త దేవరకొండ మహేశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో బాధితుడిని కిరణ్‌కుమార్ గౌడ్ పరామర్శించారు. కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు.

సమీరాకు ఆర్థిక సాయం అందిస్తున్న కిరణ్‌కుమార్‌గౌడ్

పెంబర్తిలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్ చౌహాన్

రైతుల కోసమే కొనుగోలు కేంద్రాలు

పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్

జనగామ రూరల్/లింగాలఘనపురం, ఏప్రిల్, 24: రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించేందుకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, వర్షానికి తడిసిన వడ్లను సైతం కొనుగోలు చేస్తామని రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ తెలిప